ప్రజాశక్తి

సోమవారం 18 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







యాత్ర సభలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా

సామాజిక సాధికారత ఆచరణలో చూపాం

ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా

ప్రజాశక్తి- నందిగామ : దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సామాజిక సాధికారత ఒక నినాదంగానే ఉందని, రాష్ట్రంలో జగనన్న నేతత్వంలోని ప్రభుత్వంలో సామాజిక సాధికారత ఒక నినాదం కాదని, దానిని అమలు చేసి చూపించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా అన్నారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర ఆదివారం నందిగామలో జరిగింది. ఈయాత్రలో అంజాద్ బాషా మాట్లాడుతూ సామాజిక సాధికారత అమలుకు నిదర్శనం నేడు ఈ వేదికపై ఉన్న నేతలేనని ఉద్ఘాటించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన ఎంతోమంది నాయకులకు సిఎం జగన్ అవకాశం కల్పించారన్నారు. ఆ వర్గాల వారిని చేయి పట్టుకొని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు 14 ఏళ్లు సిఎంగా ఉండి ఆ వర్గాల వారిని మోసం చేశారన్నారు. వారిని పూర్తిగా అణగదొక్కారని విమర్శించారు. అధికారంలోకి వస్తామన్న గ్యారెంటీ 75 ఏళ్ల చంద్రబాబుకే లేదని, మన పిల్లల భవిష్యత్తుకు ఏవిధంగా గ్యారెంటీ ఇవ్వగలరని అన్నారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్, సాహూ మహరాజ్, పెరియార్ రామస్వామి, బాబూ జగ్జీవన్ రామ్, అబుల్ కలామ్ (మిగతా 6లో)


ఓట్ల రచ్చ

- పరస్పరం వైసిపి, టిడిపి ఆరోపణలు
- జాబితాలో చేర్పులు, మార్పులపై దృష్టి కేంద్రీకరణ
- మొత్తం 1.03 లక్షల దరఖాస్తులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపే లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నాయి. గెలుపోటములకు ప్రతి ఓటు కీలకమే. దీన్ని నిర్ణయించే ఓటర్లపై ఆ పార్టీలు దృష్టి సారించాయి. బూతద్దాల్లో ఓటర్ల జాబితాలను పరిశీలిస్తున్నాయి. జాబితాల్లో పొరపాటులను గుర్తించి దీనికి ప్రత్యర్థిపార్టీనే కారణమంటూ పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. ప్రత్యర్థిపార్టీల నాయకులు తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపునకు ఆన్‌లైన్లో ఫేక్ దరఖాస్తులు చేస్తున్నారని ప్రధాన రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలకు దిగుతున్నాయి. దీంతో జిల్లాలో ఓట్ల చేర్పులు, మార్పుల అంశం రచ్చగా మారింది. ఈ నేపథ్యంలో అధికారులకు విధి నిర్వహణ కత్తిమీద సాముగా మారింది. దీంతో జనవరి మొదటి వారంలో విడుదలయ్యే తుది ఓటర్ల జాబితాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు మెరుగైన సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం అన్లైన్ విధానాన్ని తీసుకువచ్చింది. జిల్లాలో మొత్తం లక్షా మూడు వేల 131 దరఖాస్తులు అధికారులకు అందాయి. వీటిలో తొలగింపులకు సంబంధించి ఫారం -7 కింద 31,061 దరఖాస్తులు వచ్చాయి. కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం నియోజకవర్గం నుంచి అత్యధికంగా 8,704 దరఖాస్తులు అందగా, అత్యల్పంగా అవనిగడ్డ నియోజకవర్గం నుంచి 1,820 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువశాతం ఫేక్ దరఖాస్తులు ఉన్నాయని ప్రధాన రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేసుకుంటున్నాయి. దీంతో ప్రతి దరఖాస్తునూ క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే చేర్పులు మార్పులకు అధికారులు సిద్ధపడుతున్నారు.



తుది జాబితాకు నేతల ఎదురు చూపు

ఇటీవల జరిగిన తెలంగాణా ఎన్నికల్లో జిల్లాకు చెందిన 11,125 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు, మచిలీపట్నం ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆరోపించారు. గుడివాడ ఎంఎల్‌ఎ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని)తో కలిసి ఈమేరకు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు వినతిపత్రం అందించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థలోనూ, రూరల్ ప్రాంతాల్లోనూ 15 వేల డబ్లుంగ్ ఓట్లు ఉన్నాయని, ఓటర్ల జాబితాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయని పేర్ని నాని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై మొదటి నుండీ పోరాడుతున్నామని, హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర చెబుతున్నారు. డబ్లుంగ్ ఓట్లు, చనిపోయిన వారు, శాశ్వత వలసలు వెళ్లిన వారి ఓట్లు పార్లమెంట్ పరిధిలో 45 వేల వరకు ఉన్నట్లు గుర్తించామని టిడిపి జిల్లా ఇన్చార్జి, మచిలీపట్నం మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ చెపుతున్నారు. ఆరోపణలు, అధికారులకు వినతులు సమర్పించిన రెండు పార్టీల నాయకులు తుది ఓటర్ల జాబితాకోసం ఎదురు చూస్తున్నారు.

ఘనంగా కృష్ణా బాలోత్సవం

వార్త 5లో

19 నుండి అమరావతి బాలోత్సవ పిల్లల పండుగ

వార్త మెయిన్‌లో

పారదర్శకంగా పంట నష్టం అంచనాలు

- 22 వరకు సోషల్ ఆడిట్
- 28న తుది జాబితా
- ప్రజాశక్తితో వ్యవసాయ శాఖ కృష్ణాజిల్లా జెడి ఎన్.పద్మావతి



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మిచౌంగ్ తుపానుతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా అంచనాలు రూపొందిస్తున్నట్లు కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.పద్మావతి తెలిపారు. నష్టపోయిన రైతుల జాబితాలను ఈనెల 22వ తేదీ నుంచి రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్‌బికె) సోషల్ ఆడిట్ (పరిశీలన)కు ఉంచుతున్నామని చెప్పారు. అనంతరం రైతుల సూచనలతో జాబితాల్లో మార్పులు చేర్పులు చేసి ఈనెల 28వ తేదీన ప్రభుత్వానికి తుది జాబితా అందిస్తామని వివరించారు. తుపాను నష్టం అంచనాలు, రబీసాగు ప్రణాళికలపై ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : తుపాను పంట నష్టం అంచనాలు పూర్తయ్యాయా?

ఖరీఫ్ సీజన్లో జిల్లాలోని 3.77 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. మిచౌంగ్ తుపానుకు 2.53 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నట్లు ప్రాథ మిక నివేదికలో పేర్కొన్నాం. తుది జాబితా తయారీ ప్రక్రియ ఇంకా సాగు తోంది. ఈనెల 18వ తేదీ నుం డి నష్ట పోయిన రైతుల వివరాలతో ఉన్న జాబితాలను జిల్లాలోని 365 రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తాం. రైతుల సూచనలను పరిగణలోకి తీసుకుని మార్పులు చేర్పులు పూర్తి చేసి 28వ తేదీన తుది జాబితా ప్రభుత్వానికి అందిస్తాం.

ప్రశ్న : తడిసిన ధాన్యం కొనుగోలుకు నిబంధనలు సడలించారా ?రెండు కేంద్ర బృందాలు తుపాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాయి. రైతులకు నష్టంపై ఓ బృందం వివరాలు సేకరించింది. కృష్ణాజిల్లాలో రైతులకు జరిగిన నష్టాన్ని కంకిపాడులో ఛాయా చిత్రాల ప్రదర్శన ద్వారా ఆ బృందానికి చూపాం. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) బృందం దెబ్బతిన్న ధాన్యాన్ని పరిశీలించింది. నిబంధనలు సడలించి తడిసి రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తుంది.

ప్రశ్న : రబీ సాగు ప్రణాళికలు రూపొందించారా?

రబీ సాగుకు ప్రణాళికలు రూపొందాయి. జిల్లాలోని 3.65 లక్షల ఎకరాల్లో రబీ పంటలు సాగవుతాయి. దీనికి సంబంధించి అత్యధికంగా మినుము 2 లక్షల 76 వేల 756 ఎకరాల్లో సాగవుతుంది. ఎక్కువుగా వరి మాగాణుల్లో రెండో పంటగా మినుము సాగు చేస్తారు.

ప్రశ్న : రబీ మినుము సాగుకు ఆలస్యమైందా ?

తుపాను కారణంగా మినుము సాగు కొంత ఆలస్యమైంది. డిసెంబర్ మొదటి వారం వరకు మినుము సాగుకు అనుకూలం. కొన్ని రకాల మినుములు కొంత ఆలస్యమైనా విత్తుకోవచ్చు. మినుములో 75 నుంచి 90 రోజుల కాలపరిమితి కలిగిన విత్తన రకాలు న్నాయి. స్థానికంగా ఆయా మండలాల వ్యవసా య అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకుని విత్తనాలు ఎంపిక చేసుకోవాలి.

'కమ్యూనిస్టు ప్రణాళిక' 176వ వార్షిక ఆవిష్కరణ వార్త 6లో



మచిలీపట్నంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

చెవిలో పువ్వులతో నిరసన

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో



విజయవాడలో అంగన్వాడీల నిరసన

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

చెవిలో పూలతో నిరసన - ధర్నాలు, నినాదాలతో హోరెత్తుతున్న నిరసన ప్రాంతాలు

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్వాడీల సమ్మె అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులు సంపూర్ణమద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. సిఐటియు జిలాఆల అధంయక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల, పెన్షనర్స్ సంఘం నాయకులు ఎం.ఎన్ పాత్రుడు, సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి సుధాకర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మి, జిల్లా కోశాధికారి జైని రత్నకుమారి, నాయకులు ఉమాదేవి, ఎల్లారాణి, లబ్ధిదారులు మల్లేశ్వరి, లీలా, సంధ్యారాణి, మౌనిక తదితరులున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. **మైలవరం :** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆదివారం 6 రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం జి కొండూరు సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, బాలకష్ణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పుష్పకుమారి, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **నందిగామ :** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని నందిగామ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆదివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు కె.గోపాల్ మాట్లాడుతూ ఆరో రోజు అంగన్వాడీ వర్కర్లు ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. నందిగామ ప్రాజెక్టు కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చందర్లపాడు మండల కార్యదర్శి వి.ఏసోబు, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ ప్రాజెక్టు కార్యదర్శి కె.సరళ, సుజాత వేణు కూమారి, వెంకట్రావమ్మ, పిచ్చిమ్మ, కాత్యాయని, రాణి. వాసవి, వనిత, తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా చేస్తున్న సమ్మె ఆరవ రోజు కూడా తిరువూరులో ఆదివారం కొనసాగింది. తహశీల్దారు కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. సిఐటియు జిల్లా నాయకులు బి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకులు పి.పద్మ, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఐదో రోజు ఆదివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, సిఐటియు నాయకులు ఎస్.రామనాథం మద్దతు తెలిపారు. యూనియన్ నాయకులు టి.మధు కుమారి, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.


విజయవాడలో...


మైలవరంలో...


నందిగామలో...


తిరువూరులో...


జగ్గయ్యపేటలో...

ధ్యాన కేంద్రం ప్రారంభం


ధ్యాన కేంద్రాన్ని ప్రారంభించిన సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని బుద్ధ విహార్ పార్క్‌లో గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను, గురుదాం వ్యవస్థాప కులు, తాత్వి కులు గెంటేలా వెంకట రమణలచే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పిరమిడ్ రూపంలో ఉన్న గౌతమ బుద్ధ ధ్యాన కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నేటి ఆధునిక యాంత్రిక జీవనంలో మానసిక ఒత్తిడితో ఉన్నవారికి ధ్యానం ద్వారా ఉపశమనం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గౌతమ బుద్ధ ధ్యాన కేంద్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భాష హిందీ నేర్చుకోండి

ప్రజాశక్తి - తిరువూరు : మనదేశ జాతీయ భాష హిందీ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రథమ శ్రేణి ప్రచారక్ రేపాక రఘునందన్ అన్నారు. ఫిబ్రవరిలో ప్రచార సభ నిర్వహించిన వివిధ హిందీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన శ్రీవాణి హిందీ విద్యాలయం విద్యార్థులకు ఆదివారం సర్టిఫికెట్లను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వివిధ భాషల్లో ప్రావీణ్యం సంపాదించడానికి విద్యార్థులు కషి చేయాలని, తద్వారా జాతీయ పౌరులుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను కోరారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞానవేదిక, తిరువూరు ఆధ్వర్యంలో తిరువూరు నాగార్జున హైస్కూల్‌లో బిపి, షుగర్ రోగులకు నిర్వహించే రెగ్యులర్ వైద్య శిబిరానికి అదివారం విశేష స్పందన లభించింది. తిరువూరు, పరిసర జిల్లాల నుండి వెయ్యి మంది రోగులు హాజరయ్యారు. వీరికి రెండు నెలలకు సరిపడ మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మందులు క్రమం తప్పకుండా వాడటంతో పాటు ఆహార నియమాలు పాటించాలని, తణధాన్యాల వాడకాన్ని పెంచాలని, ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు నడవాలని తెలిపారు. వైద్యులు డా.రవీంద్ర, వైద్యులు శ్రావ్య, లక్ష్మణరావు, మెడికో అలేఖ్య, వాహినీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు, జనవిజ్ఞానవేదికకు చెందిన 40 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొన్న లారీడ్రైవర్ మృతి

ప్రజాశక్తి - మైలవరం : కరెంటు స్తంభాన్ని ఢీకొని టిప్పర్‌లారీ డ్రైవర్ దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున మండలంలోని పుల్లూరు గ్రామం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా నులకపేటకు చెందిన సోదాని కోటేశ్వరరావు (58) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో జి.కొండూరు మండలం కడియం పోతవరం వద్ద ఉన్న యాస్ను టిప్పర్‌లో లోడ్ చేసుకొని ఖమ్మం జిల్లా ముత్తుగూడెం వెళు తున్నాడు. ఈ క్రమంలో పుల్లూరు సమీపంలోని మూల టర్నింగ్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించిన కుటుంబీకులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

21న చెకుముకి పరీక్ష


మాట్లాడుతున్న గంగాధర్

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞానవేదిక (జెవివి) ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి మండల స్థాయి పరీక్ష డిసెంబర్ 21న జరుగుతుందని, పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన 8,9,10 తరగతుల విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలని జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్.గంగాధర్ కోరారు. శనివారం రాత్రి స్థానిక తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జెవివి సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచడానికి ప్రతి ఏటా చెకుముకి సైన్స్ సంబరాలను జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ఎం.హరికష్ణ, డి.సుదర్శన్, ఎం.సుధాకర్, బి.సైదులు, ఎం.రాం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల దినోత్సవ వేడుకలు


కంచికచర్లలో...


జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట: పట్టణంలోని బస్టాండ్ పక్కన గల ధరణికోట లక్ష్మీనరసమ్మ, గురునాధం పెన్షనర్స్ భవనమందలి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ శనివారం పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. యూనియన్ స్థాపన, చేస్తున్న సేవలు, ముందు ముందు చేయాల్సిన సేవలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జగ్గయ్యపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రావణి విచ్చేసి అమూల్యమైన న్యాయ సలహాలను విశదీకరించారు. సంఘ నూతన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు ధరణికోట వెంకటరమణ, అధ్యక్షులు ధారా వినోద్ బాబు, సెక్రటరీ షేక్ ఘాని, ట్రెజరర్ ముత్యాలరావు, మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో ఎగ్జిక్యూటివ్ సభ్యులు మరియదాసు, తదితరులు పాల్గొన్నారు. 70 సంవత్సరాలు నిండిన సంఘ సభ్యులను వారి కుటుంబ సభ్యుల మధ్యన ఘనంగా సన్మానించారు. **కంచికచర్ల :** పెన్షనర్స్ డే వేడుకలు ఆదివారం స్థానిక ఎన్జీవో భవనంలో ఘనంగా నిర్వహించారు. కంచికచర్ల పెన్షనర్స్ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి, పెన్షనర్ల సంక్షేమం కోసం కషి చేస్తానన్నారు. అనంతరం పలువురు సీనియర్ పెన్షనర్లను సత్కరించారు. పెన్షనర్స్ అసోసి యేషన్ నాయకులు సానె రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు ముండ్లపాటి పోతరాజు, వైసిపి నాయకులు వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అల్లూరి రామ చం ద్రుడు ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డే వేడుకలు నిర్వహించారు. **(ప్ర.వి)**

తాగునీరు వృథా



ప్రజాశక్తి - వీరులపాడు : పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా అవుతోంది. దొడ్డదేవరపాడు, జయంతి, పెద్దాపురం గూడెం మాధవరం గ్రామ ప్రజలకు తాగునీరు అందించేందుకు వాటర్ పైప్‌లైన్ వివిధ గ్రామాల ద్వారా ఏర్పాటు చేశారు. జయంతి గ్రామాల్లో అనేక చోట్ల తాగునీరు వృథాగా పోతుంది. దీనిపై మూడు నెలల నుండి వివిధ గ్రామాల ప్రజలు గ్రామపంచాయతీ కార్యదర్శులకు దష్టికి తీసుకెళ్లారు. అయినా వారు పట్టించుకోవట్లేదని ప్రజలు వాపోతున్నారు జయంతి గ్రామంలో అరుగు సెంటర్ వద్ద లీకేజీ అనే వాటర్ ను మరమ్మత్తులు చేసి వివిధ గ్రామాలకు తాగాలి అందించాలని జయంతి గ్రామానికి చెందిన ప్రజలు కోరుతున్నారు.

సాబ్జీ మృతి తీరని లోటు



నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక టీచర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షురాలు జి.పల్లవి అధ్యక్షతన సాబ్జీ సంతాప సభ నిర్వహించారు. జిల్లా సహాధ్యక్షులు ఎం.క్రిష్ణయ్య మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘాన్ని అగ్రపథంలో నడిపి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ లోకంలో ఆశాదీపంగా వెలిగిన సాబ్జి ఆకస్మిక మతి ఉపాధ్యాయ, కార్మిక లోకానికి తీరని లోటన్నారు. జిల్లా కార్యదర్శి జె.సుధానంద్ మాట్లాడుతూ సాబ్జి ఉపాధ్యాయ సంఘ నేతగా 30 ఏళ్లు ఎనలేని సేవలు చేశారని, చివరి శ్వాస వరకు ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని, శాసనమండలి, జడ్పీ సమావేశాల్లో ప్రజల పక్షాన తన వాణి వినిపించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.ముక్తేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు యల్.వి.సత్యనారాయణ, టి.వి.సుజాత పాల్గొన్నారు.

పోలీసుల క్లీన్ అండ్ గ్రీన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌లు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. తమ సొంత కార్యాలయాన్ని సైతం శుభ్రం చేయాలన్న ఆలోచనతో ఆదివారం ఉదయాన్నే కత్తులు చీపుర్లు పట్టీ పోలీస్ స్టేషన్ శుభ్ర పరిచారు. నిత్యం ఎంతో బిజీగా ఉండే కానిస్టేబుల్స్ సైతం పచ్చదనం కోసం మొక్కలు నాటుతూ బిజీ అయిపోయారు.



శుభ్రం చేస్తున్న పోలీసులు

మహిళ అనుమానాస్పద మృతి



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అనుమానాస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన పట్టణంలో శనివారం జరిగింది. వివరాల ప్రకారం... జగ్గయ్యపేటకు చెందిన కంభంపాటి సూర్యప్రకాష్ పట్టణంలోని ముత్యాల బస్టాండ్ సమీపంలో బేకరీ షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సూర్యప్రకాష్ భార్య ఇంటి నుండి వెళ్లిపోవడంతో గుంటూరు జిల్లాకు చెందిన అశ్విని (25)ని పెద్దల సమక్షంలో కులాంతర వివాహం చేసుకున్నాడు. అశ్వినీకి కూడా తన మొదటి భర్త మృతిచెందడంతో సూర్యప్రకాష్‌ను రెండో వివాహం చేసుకుంది. వీరిద్దరికీ వివాహం జరిగిన సుమారు నెలన్నర (50 రోజులు) అయ్యింది. శనివారం మధ్యాహ్నం అశ్విని ఉరివేసుకున్నట్లు సూర్యప్రకాష్ అత్తమామలకు ఫోన్ చేయగా వారు జగ్గయ్యపేటకు చేరుకున్నారు. అప్పటికే అశ్విని మృతిచెం దడంతో ఇరు కుటుంబాల మధ్య గొడవ జరగడంతో పోలీసులు వారికి సర్దిచెప్పి సూర్యప్రకాష్‌ను స్టేషన్‌కు తరలించారు. అశ్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి ఆదివారం కుటుంబీకులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం



ఉయ్యూరులో...



మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్, లయన్ల క్లబ్ ఆఫ్ ఉయ్యూరు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 41వ జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడేకలు నిర్వహించారు. నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ నూకల సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పెన్షనర్స్ దినోత్సవ మూలకారకుడు డీఎస్ నకారా చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివళులర్పించారు. ఉద్యోగిగా సమాజానికి సుదీర్ఘ సేవలందించి విశ్రాంత జీవితంలో సీనియర్ సిటిజన్గా ఉన్న వారిపట్ల గౌరవ భావం తో వ్యవహరించాలన్నారు. రిటైర్డ్ లెక్చరర్ కె సాంబిరెడ్డి అధ్యక్షత వహించిన సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఇంటర్నేషనల్ బ్రాహ్మిన్ పార్లమెంట్ ఆంధ్రప్రదేశ్ విభాగం ప్రధాన కార్యదర్శి దినవహి ప్రసాద్, రిటైర్డు తహసీల్దార్ బి సత్యనారాయణసి ంగ్, ఓఎన్జీసీ రిటైర్డు ఎస్ఈ ఎం నాంచారయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ప్రతి ఉద్యోగికి పెన్షన్ ప్రాథమిక హక్కు అని విశ్రాంతి అధ్యాపకులు గన్నే వెంకట్రావు అన్నారు. ఆదివారం పెన్షనర్ డే సందర్భంగా బుద్దవరం రోడ్డులో ఏ పి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గన్నవరం సబ్ ట్రెజరీ యూనిట్ సమావేశం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఉద్యోగి పెన్షన్ దయ ధర్మం కాదు అన్నారు. ఉద్యోగి పెన్షన్ తీసివేసే హక్కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని అన్నారు. ఉద్యోగి తన సర్వీసు లో కాలంలో దాచుకున్న ధనం అన్నారు. పెన్షనర్ల గౌరవంగా జీవించేటట్లు చూడటం ప్రభుత్వం విధి అన్నారు. ఆరుగురికి 75 సంవత్సరాలు నిండిన పెన్షన్లకు డి ఎస్ ప్రకాశరావు, పి ప్రభాకరరావు, వడ్డీ రాజేశ్వరి,కె రామచంద్రావు,సిహెచ్ ఆదాం, దానవలి నాగేశ్వరవు సాలువలతో సన్మానించి చేతికర్ర అంద జేశారు. అధ్యక్షులు అవుటపల్లి మోహన్‌రావు, ఎస్ టి ఓ కిలారి నాగరాజు ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు గుండె జబ్బుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : విశ్రాంత ఉద్యోగులు గుండె జబ్బుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. ప్రేమ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖ భవనంలో ఆదివారం జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. ప్రేమ్ కుమార్ గుండె జబ్బులు వద్దులు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. సబ్ ట్రెజరీ అధికార్లు రమేష్, శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు నాట్యాచార్య యేలేశ్వరపు పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో బాలా త్రిపుర సుందరి నత్య నికేతన్ విద్యార్థులు అభినయించిన కూచిపూడి నత్యంశాలు అలరించాయి. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన విశ్రాంత ఉద్యోగులు పి మణిలాల్, పి నిర్మల కెంట్, కొల్లూరి రామ మోహన రావు, నందం సాయిబాబు, వీరంకి వెంకట సుబ్బారావు లను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉపాధ్య క్షుడు జిల్లా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఆశీర్వాదం, కోశాధికారి ఏ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : అంతర్జాతీయ సిమ్మింగ్ పోటీలకు స్పందన మానసిక వికాస కేంద్రం విద్యార్థి యాదాల సంకీర్త్ ఎంపిక అయినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆది వారం వెంకట్ మాట్లాడుతూ సంకీర్త్ 13 సంవత్సరాల వయస్సులోనే 2019,2020 సంవత్సరాల్లో వరుసుగా గుజరాత్ రాష్ట్రంలో అరేబియా సముద్రంలో ఒక కిలో మీటర్ 29 నిమిషాల్లో పూర్తి చేసాడని, 2021లో చెన్నేలో, 2023 లో మధ్యప్రదేశ్ జాతీయ సిమ్మింగ్ పోటీలలో పాల్గొన్నాడని వెంకట్ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంక్తిర్తే ప్రతిభ గుర్తింపు భారతదేశంలో ఈ పోటిలకు నలుగురిని ఎంపిక చేస్తే ఆంధ్రప్రదేశ్ సంకీర్త్ ఎంపిక అవ్వడం విశేషమని, 2024 జనవరి 14 నుండి 22 వరకు జరిగే బ్రెజిల్ అంతర్జాతీయ పోటీలకు సంక్షీర్త ఎంపికై య్యాడన్నారు. సంకీర్త్ కు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్, గన్నవరం యం.పీ.పీ అనగాని రవి, వై.యస్ ఆర్ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు కిరణ్ రాజ్ బందెల, ఉత్తరాంధ్ర దివ్యాంగుల హక్కుల సాధన సమితి అధ్య క్షులు సంకాబత్తుల హరినాథ్ అభినందనలు తెలిపారు.

ఐవిఎం సురేష్ సేవలు ప్రశంసనీయం : సిఐ

ప్రజాశక్తి చల్లపల్లి : ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ సేవలు ప్రశంసనీయమని చల్లపల్లి సీఐ సీహెచ్ నాగప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పుటిగడ్డకు చెందిన ఐవీఎం స్వచ్ఛంద సేవ సంస్థ ఆదివారం సాయంత్రం చల్లపల్లిలోని రెండు మురికివాడల్లో జీవిస్తున్న 90 నిరుపేద ఎస్టీ కుటుంబాల వారికి రూ.3లక్షలు వ్యయంతో నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు అందచేశారు. ఐవీఎం ద్వారా విస్తత సేవ చేస్తున్న డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులు ఆదర్శనీయులు అన్నారు. దశాబ్దాలుగా సమాజ సేవ చేస్తున్న ఐవీఎం సేవలు నిరుపేద ఎస్టీలకు వరం అన్నారు.



నిత్యవసర సరుకులు,
దుస్తులు పంపిణీ చేస్తున్న సీఐ నాగప్రసాద్

పతకాలు పొందిన విద్యార్థులకు సత్కారం



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఒంగోలులో ఇటీవల నిర్వహించిన నేషనల్ ఐటిఎఫ్ టైక్వాండో చాంపియన్ షిప్ పోటీ ల్లో పతకాలు సాధించిన ఉయ్యూరు విద్యార్థులను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. జిల్లా ఐటీఎఫ్ టైక్వాండో అసోసియేష న్ తరపున పోటీల్లో పాల్గొన్న ఎం.హరిణి, కె. అక్షయ, పి. కీర్తన గోల్డ్ మెడల్, వై.రమ శ్రీదేవి, ఈ, గుణరేవంత్, హే మంత్ సిల్వర్ మెడల్, యు.యోగ్యశ్రీ, యు.దన్షిత, ఎం. మోహిత్ బ్రాంజ్ మెడల్ సాదించారు ఈసందర్భంగా జరిగి సన్మాన కార్యక్రమంలో ప ట్టణ ఎసై జి.వాసు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షు డు నూకల సాంబశివరావు, సత్తార్, తిరుమలరావు, అంగడాల వెంకటేశ్వరరావు తదితరులు విద్యార్థులు, కోచ్ డి. శ్రీనివాస్ ను సత్కరించగా మాజీ ఎంపీటీసీ జంపాన రుద్రయ్య ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు.

మెకానిక్‌ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



కొల్ల వెంకట సుబ్బారావును గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల మంది మెకానిక్ ల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మెకానికుల సంక్షేమ సంఘం నాయకుడు, కష్ణాజిల్లా మెకానిక్ల సంక్షేమసంఘ కార్యదర్శి కొల్లా వెంకట సుబ్బారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మచిలీపట్నం మెకానిక్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆరవ వార్షికోత్సవం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీతో మెకానికులకు వత్తి తగ్గిపోతుందని, ప్రభుత్వ పరంగా రుణాలు, అర్హులైన వద్ధ మెకానిక్ లకు పెన్షన్లు, మెకానికుల కోసం ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన అన్నారు. సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం అవనిగడ్డ బంటుమిల్లికి చెందిన మెకానిక్‌లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో లంకిశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు. కాకినాడ పవర్ ఆయిల్ లూబ్రికెట్స్ ప్రతినిధులు అజయ్ కుమార్, వీరేష్ కుమార్, రవీంద్రనాథ్, వర్ధన్ కుమార్ ,సంఘ కార్యదర్శి దాసరి నాగేంద్రరావు హాజరయ్యి మెకానిక్ లందరికీ ఉచితంగా ఆయిల్ పంపిణీ చేశారు. అనంతరం మెకానికల్ ఆధ్వర్యంలో కొల్ల వెంకట సుబ్బారావును గజమాలతో ఘనంగా సన్మానించారు.



పంటబోదులోకి పల్టీ కొట్టిన ఆర్టీసీ బస్సు

ఆర్‌టిసి బస్సు బోల్తా : తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం చల్లపల్లి నడకుదురు ప్రధాన రహదారిలో మేకవారిపాలెం సమీపంలో ఆదివారం ఉదయం అవనిగడ్డ నుండి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సు పంట బోధిలోకి దూసుకుపోయి బోల్తా కొట్టడంతో పలువురికి గాయాలు కాగా ప్రథమ చికిత్స నిమిత్తం 108 ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్, ఎస్సై చినబాబు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఘటన స్థలిని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న రోడ్లను అభివద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోక పోవటంతో రోడ్డు ప్రమాదాలు కొనసాగుతున్నాయన్నారు. తక్షణమే రోడ్లు అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు కండిషనులోనే ఉందని, ప్రమాదానికి కారణాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

ప్రమాద సంఘటన బాధాకరం : జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ : చల్లపల్లి మండలం నడకుదురు రోడ్డులో మేకవారి పాలెం గ్రామ సమీపంలో అవనిగడ్డ నుండి విజయవాడ వెళ్లే కరకట్ట ఎక్స్ప్రెస్ బస్సు అదుపు తప్పి పంట బోదెలో తిరగబడటం బాధాకరమని ఆ పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తెలిపారు. బస్సు ప్రమాద సంఘటన తెలిసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో ప్రయాణికులు దెబ్బలు తగలడం చాలా బాధాకరమన్నారు. ఈ బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండటం ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడం ఒకరకంగా మంచి పరిణామమన్నారు. అవనిగడ్డ నుండి విజయవాడ వెళ్లే కరకట్ట బస్సులు తరచూ ప్రమాదానికి గురవుతున్నాయని బస్సుల మెయింటినెన్స్ సరిగా లేకపోవడమే ఇందు కారణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారులు బాగు చేయించాలని, అదేవిధంగా అధికారులు బస్సుల మెయింటినెన్సు సరిగ్గా చూడాలని తెలిపారు.

డిఎస్‌పికి అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పోలీస్ సబ్ డివిజన్ అధికారి పి మురళీధరకు డిజిపి డిస్క్ అవార్డు లభించింది. డీఎస్పీ మురళీధర్ పోలీస్ శాఖలో ప్రతిష్టాత్మకమైన డిజిపి డిస్క్ అవార్డు అందుకోవడ పట్ల పలువురు పోలీస్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. డిఎస్పీగా ఉత్తమ సేవలందిస్తూ విధి నిర్వహణలో ఉత్తమ అధికారిగా ప్రతిభ కనబరిచినందుకుగాను ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. ఆదివారం మంగళగిరిలోని డిజిపి కార్యాలయం వద్ద డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.



డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డిఎస్పి మురళీధర్

దుర్గగుడికి పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం ఆదివారం భక్త జనం పోటెత్తారు. ఆదివారం సందర్భంగా దేవస్థానంలో ఆలయ అర్చకులు సూర్యోపాసన సేవ నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం విశేషంగా విచ్చేసిన భక్తుల రద్దీ దష్ట్యా యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లును చేశారు. నిత్య ఆర్జిత సేవలు యాత్రికులు పాల్గొని, అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.

ఆరోగ్యశ్రీలో వైద్యం కోసం విజ్ఞప్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నగరానికి చెందిన ఇ.లక్ష్మీ (70) మహిళలు ఇటీవల కాలుజారి పడిపోయింది. దీంతో ఆమె నడుముకు ఎముక గాయమై ఐదు రోజులుగా హెల్ప్ హాస్పటల్లో వైద్య సేవల కోసం చేరింది. అయితే ఆరోగ్యశ్రీ మంజూరు గాక ఇబ్బందులు పడుతోందని, ఈ విషయమై సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆదివారం హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్‌కి ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఐదు రోజులుగా తీవ్రమైన గాయంతో బాధపడుతున్న ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వేలిముద్ర పడలేదని వైద్య సేవలు నిరాకరించటం బాధాకరమని సత్యబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వైద్య సేవలు అందించే విధంగా కలెక్టర్ చొరవ తీసుకుని ఆమెకు చికిత్స అందించి ఆదుకొనేవిధంగా చర్యలు తీసుకోవాలని, చిన్న చిన్న కారణాలతో వైద్య సేవలు నిలుపుదల చేయడం సరికాదని విజ్ఞప్తి చేశారు.

దేవస్థానం ధర్మకర్తగా కాళ్ల రత్నం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక బ్రాహ్మణ వీధిలోని కొత్తగుళ్ల వేంకటేశ్వర స్వామివారి దేవ స్థానం పాలకవర్గ ధర్మకర్తగా కాళ్ళ రత్నం నియమితుల య్యారు. సోమవారం ఉదయం 9.18 గంటలకు జరిగే కార్యక్ర మంలో ఆమె ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేయను న్నారు. గతంలో కార్పొరేటర్‌గా పోటీచేసిన కాళ్ళ రత్నం స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. నాటి నుంచి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ వస్తున్నారు. కాళ్ళరత్నం భర్త కాళ్ల వెంకట దుర్గారావు గతంలో ఇదే శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం పాలకవర్గ ధర్మకర్తగా పనిచేశారు. ఆనాటి పాలకవర్గం వారు రూ.45 లక్షల వ్యయంతో దేవస్థానంలో గాలిగోపుర నిర్మాణం, దశావతారాల ఏర్పాటు, నేలపై మార్బుల్‌రాళ్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు నిర్వహించారు. కాగా కాళ్ళ రత్నం నియామకానికి తోడ్పాటునందించిన పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావులకు కాళ్ళ రత్నం, కాళ్ళ వెంకట దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి కృషిచేస్తామని రత్నం పేర్కొన్నారు.

చంద్ర రాజకుమారి జీవితం ఆదర్శం

మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్ర రాజకుమారి జీవితం ఆదర్శనీయమని మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహిళా సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లోని లెనిన్ భవన్‌లో చంద్ర రాజకుమారి ఐదో వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ పాల్గొని చంద్ర రాజకుమారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన, ఆర్థిక స్వావలంబన కోసం అవిశ్రాంతంగా పోరాడారన్నారు. 11 ఏళ్ల పాటు ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి, సారా వ్యతిరేక, మద్య నిషేధ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఒర్సు భారతి, మాజీ కార్పొరేటర్లు తమ్మిన దుర్గ, ఈజ్జడ లక్ష్మి, నగర నాయకులు డి. సీతారావమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చంద్ర రాజకుమారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రచారం ఫుల్.. కొనుగోళ్లు నిల్...

ప్రకటనలకే ప్రభుత్వ హామీ పరిమితం

ప్రజాశక్తి - నందిగామ : మిచౌంగ్ తుపాను, వర్షాలకు తడిసిన ధాన్యం మొలకలురావటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం కొనుగోలు చేయటానికి ముందుకు రావడం లేదు. ప్రతి గింజ కొనుగోళ్లు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలు నీటి మీద బుడగలగా వుంది. తడిసిన ధాన్యం కొనుగోళ్లు చేయటానికి ఎవరు ముందుకు రావడం లేదు. కనీస మద్దతు 2040 రూపాయిలు రైతుకు చేరటం లేదు. ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ఎండమావులు గా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో 20 మిల్లర్‌లు ధాన్యం కొనుగోలు చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా రైతులకు 32 లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా, 16 లక్షల బ్యాగులు మాత్రమే రోటేషన్ పద్ధతిలో ఇస్తున్నారు. తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవటానికి సరైన సౌకర్యాలు లేవు. రైతులు అవస్థలు పడుతున్నారు. నేటికి నీటిలోనే నానుతోంది వరి. చేతికి అందే పరిస్థితి లేదు. ఉన్న ధాన్యం కాపాడుకోవటానికి పలు అవస్థలు పడుతున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో సౌకర్యాలు లేవు. ఆర్‌బికెలు ఎక్కువగా అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ధాన్యంలో తేమశాతం చూసేందుకు, వివరాలు ఆన్‌లైన్ నమోదు చేయటానికే రైతు భరోసా కేంద్రాలు పరిమితమవుతున్నాయి.

ఎన్టీఆర్ జిల్లాలో ఖరీఫ్ సాగులో 1.01 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. వరి నూర్పిడులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఎ గ్రేడు రకం ధాన్యం క్వింటా రూ.2203, సాధారణ రకం రూ.2183 చొప్పున మద్దతు ధర ప్రకటించింది. ధాన్యంలో తేమ 17 శాతం లోపు వుంటే పై ధర లభిస్తుంది. జిల్లాలో 166 ఆర్బికెలలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. నేటివరకు సుమారు 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేశారు. ఆర్బికెలలో టెక్నికల్ అసిస్టెంట్, డిఇఒ, హెల్పర్లు ఉన్నారు.



తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

జిల్లాలో 20 మిల్లుల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని పిడిఎస్ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని, ధాన్యం అరబోసే యంత్రాలు మిల్లులు వద్ద ఉన్నాయని తెలిపారు. రైతులకు గోనె సంచులు అందుబాటులో ఉన్నాయి. తేమ శాతం ఎక్కువగా వుంటే క్వింటా కు ఐదు కిలోల కంటే తరుగు తీయమని తెలిపారు.

ధాన్యం తరలింపునకు రవాణా కష్టాలు

ధాన్యం తరలింపుకు రవాణా రైతులకు భారంగా మారింది. ఏ మిల్లుకు పంపలా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేశాక తరలించాల్సిన మిల్లులు వివరాలు వస్తున్నాయి. మునగచర్ల, తోటచర్ల మిల్లులు వున్నా ధాన్యం లోడ్ ఫుల్ అవుతుంది. రవాణా ఖర్చులు ఇస్తామని అధికారులు చెపుతున్న ధాన్యం సొమ్ముతో జమ కావటం లేదని రైతులు వాపోతున్నారు.

ధాన్యం ఆరబోత యంత్రాలు కరవు

రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం అరబోసే యంత్రాలు కరవు. సిసి రోడ్ల వెంబడి ధాన్యం అర బోసుకుంటున్నారు. మిల్లులు వద్ద ధాన్యం అరబోసే యంత్రాలు మొక్కుబడిగా వున్న, తడిసిన ధాన్యం అక్కడికి తరలించడం రైతులకు వీలు పడటం లేదు. పాత కంచల లో రైతు భరోసా కేంద్రం పిల్లర్లకే పరిమితం అయింది. పిల్లర్ లకు పిచ్చి మొక్కలు, తీగెలు అల్లుకున్నాయి.

తడిసిన ధాన్యం కొనండి : గాదెల కోటేశ్వరరావు



తడిసిన దాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటన ఆచరణ కావటం లేదు. మ్నెక్కుబడిగా కొనుగోళ్లు చేస్తున్నారు .

నామమాత్రం కొనుగోళ్లు : నరాల లక్ష్మయ్య, రైతు, పల్లగిరి



నందిగామలో దాన్యం కొనుగోళు చేస్తున్నామని చెపుతున్నది నామమాత్రం. తుపానుకు తడిసిన దాన్యం మ్నెలకలు రావటంతో ఎకరానికి రూ.45 వేలు నష్టపోయాం.

రంగు మారిన ధాన్యం కొనుగోళ్లు చేయాలి : ప్రదీప్



రంగు మారిన దాన్యం ప్రభుత్వం కొనుగోళ్లు చేయాలి. ఐదు యకరాలు కౌలు తీసుకుని మాగాణి సాగు తీవ్రంగా నష్టపోయాను. నష్టపరిహారం అంచనా వేయ డానికి అదికారులు ముందుకు రావాలి.

నష్టపరిహారం ఇవ్వాలి : దానియేలు, నందిగామ



మిచౌంగ్ తుపాను ప్రభావంతో దెబ్బ తిన్న పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలి... పంటలకు భీమా సౌకర్యం కల్పించాలి.

నాణ్యతతో సంబంధం లేకుండా ధాన్యం కొనాలి : ఆంజనేయులు, రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు



తుపాను ప్రభావంతో దెబ్బ తిన్న పంటలను నాణ్యతతో సంబంధం లేకుండా అన్ని రకాల ధాన్యం కొనుగోళ్లు చేయాలి. గిట్టుబాటు ధర 2040 పైబడి దాన్యం కొనుగోళ్లు చేయాలి. జి.కొండూరు మండలంలో 14 మంది రైతులకు రూ.14 లక్షల ధాన్యం బకాయిలు చెల్లించాలి. జిల్లా వ్యాప్తంగా గత ఏడాది బకాయిలు కోటి రూపాయలు తక్షణమే చెల్లించాలి.

ప్రజా సమస్యలు పరిష్కరించండి : పోతిన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజల సమస్యలను పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ఏమాత్రం పట్టించుకోవడంలేదని జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ ధ్వజమెత్తారు. ఆదివారం ఇంటింటికి రాబోయే మన జనసేన టిడిపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మహేష్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మీడియాతో మాట్లాడుతూ కొండప్రాంతాల అభివృద్ధిని వెలంపల్లి గాలికి వదిలేశారని, తాగునీరు, మెట్లు, రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొండప్రాంత అభివృద్ధి విషయమై తనతో చర్చకు రావాలని వెలంపల్లికి సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల కోసం గత ప్రభుత్వంలోనే డబ్బులు కట్టామని ఆ ఇల్లు 80శాతం పూర్తయినా జగన్మోహన్‌రెడ్డి మాకు ఆ ఇళ్లు ఇవ్వడం లేదని టిడ్కో ఇల్లు మాకు ఇవ్వకుండా అడ్డుకోవడానికే సెంటుభూమి అనే డ్రామా ఆడుతున్నారని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేవిన నాగరాజు, మరుపిళ్ల సింహాచలం, జిండి నాని, తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను అందిస్తున్న పోతిన మహేష్



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఉచితంగా ఎముకల వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం- 5లో ఆదివారం ఉచిత ఎముకల వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచనతో విజయవాడలోని ప్రముఖ ఎముకల వైద్యశాల బీరం సాంబశివరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని కొండపల్లి మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య ప్రారంభించారు. 1,800 విలువైన బిఎండి (బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్‌ను ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా శరభయ్య మాట్లాడుతూ స్థానికులు కాలుష్యంతో ఎదుర్కొంటున్న ఇబ్బందుల్లో ఎముకలు అతి ముఖ్యమైన సమస్యని దానిని దృష్టిలో పెట్టుకొని స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ సూచనతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అవినాష్ మాట్లాడుతూ తమ తాతగారి తరం నుండి సేవా దక్పథంతో ఎన్నో ఉచిత శిబిరాలు నిర్వహించామన్నారు. 150 పైగా పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.

రెడ్డిగూడెంలో 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామంలో మిట్టగూడెం సెంటర్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పాల్గొన్న నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబే భవిష్యత్తుకు గ్యారంటీ అని అన్నారు. చంద్రబాబు ఇచ్చే మహిళా శక్తి పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జనసేన నియామకాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మైలవరం నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండలంలో అన్ని గ్రామాల్లో అధ్యక్షుల నియామకాలు ఆదివారం ప్రకటించారు. ఉమ్మడి కష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి రామకష్ణ, మైలవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి అక్కల రామమోహన్‌రావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పలు గ్రామాల నూతన కార్యవర్గాన్ని నియమించారు. దాదాపుగా అన్ని గ్రామాల్లో జనసేన పార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలో రైతులందరికీ ఇన్సూరెన్స్ చేయిస్తానని అన్నవిషయం మరిచిపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా రన్నారు.

శరవేగంగా దేవస్థానం అభివృద్ధి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కొత్తపేటలోని శ్రీ సత్య భామ రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో దేవస్థానం కార్యాలయం స్లాబ్ నిర్మాణ పనులు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు, కమిటీ సభ్యులు పాల్గొని స్లాబ్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు మాట్లాడుతూ దేవదాయశాఖ మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తమకు ఎంతో తోడ్పాటు అందిస్తూ శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం అభివద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని చెప్పారు. శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం అభివద్ధి నిమిత్తం దేవాదాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు వెలంపల్లి శ్రీనివాసరావు కోటి రూపాయల నిధులను మంజూరు చేయించారని, ఆ నిధులతో ప్రస్తుతం దేవస్థానం అభివద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. దేవస్థానంలోని గర్భాలయం, అంతరాలయంలలో అభివద్ధి పనుల నిమిత్తం ఈనెల 14, 15 తేదీల్లో కళాపకర్షణ కార్యక్రమం, పూర్ణాహుతి నిర్వహించి దేవతామూర్తులను బాలాలయంలోకి మార్చడం జరిగిందన్నారు. ఇప్పటికే శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానంలో రాజగోపురం నిర్మాణాన్ని పూర్తిచేయడం జరిగిందన్నారు. అలాగే ధ్వజస్తంభం ఏర్పాటుపనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. దేవస్థానంప్రాంగణంలో 8 షాపుల నిర్మాణం పూర్తయిందని, అలాగే మండపం నిర్మాణం కూడా పూర్తికావచ్చిందని సూర్యారావు వివరించారు.



దేవస్థానం కార్యాలయం నిర్మాణపనులను పర్యవేక్షిస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యారావు

ఘనంగా కృష్ణా బాలోత్సవం



సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో స్థానిక హిందూ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన పిల్లల పండగ (కష్ణా బాలోత్సవం) శనివారం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ పాటశాల ల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జానపద,సాంస్కతిక మట్టితో బొమ్మల తయారీ పేపర్ క్రాఫ్ట్ ఐటమ్స్ ఎస్సే రైటింగ్ జూనియర్స్ అలాగే సీనియర్స్ విభాగాల కేటగిరీల వారీగా నిర్వహించారు. విచిత్ర వేషధారణ అలాగే వ్యాసరచన, వకత్వ, తెలుగు కవిత రచన జ్ఞాపక శక్తి పరీక్ష వ్యర్థాలను ఉపయోగించి పరికరాలు తయారీ పై నిర్వహించిన కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. మొదటి రోజు కార్యక్రమాన్ని ఎల్ఐసి సీనియర్ డివిజన్ మేనేజర్ జి సుధాకర్ బాబు ప్రారంభించారు.అలాగే రెండవ రోజు ఆదివారం క్లాసికల్ డాన్స్ సీనియర్స్, జూనియర్స్ విభాగలాగా నిర్వహించారు.మొత్తం 32 ఈవెంట్స్ నిర్వహించారు. మొత్తం 35 పాఠా శాలల నుండి 1800 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి. రామకష్ణయ్య మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వరసగా మూడో ఏడాది పిల్లల పండగ నిర్వహించడం అభినందనీ యమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లలు దాగి ఉన్న శక్తిని, యుక్తిని పెంపొందించడానికి ఉపయోగప డతాయన్నారు. పిల్లలు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని దేశ భవిష్యత్తుకు ఉపయోగిం చాలని సూచించారు. మెడికల్ కళాశాల హెచ్ వోడి అనాటమీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆశాలత, మచిలీపట్నం ఉప విద్యాశాఖాధికారి యువి.సుబ్బారావు, గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమల శెట్టి నరసింహారావు మరియు కొల్లూరు కార్తీక్, ఉదయలక్ష్మి ఏజెన్సీ మరియు కార్యక్రమం అధ్యక్షులు నిర్వాహకులు డి. వాసు, మాదాల వెంకటేశ్వరరావు , ప్రభుత్వ వైద్యశాల రేడియాలజిస్ట్ రత్నాకర్,పి.నాగయ్య లు పాల్గొన్నారు.







చిన్నారుల ప్రదర్శనలు

చెవిలో పువ్వులతో నిరసన



కంకిపాడులో...

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కృష్ణాజిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె ఆదివారంతో ఆరో రోజుకు చేరింది. పలుచోట్ల అంగన్‌వాడీలు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చర్యలను ఖండించారు.

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అంగన్ వాడి కార్యకర్తల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించకుంటే వై సి పి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమ మహేశ్వరరావు హెచ్చరించారు. గత ఐదురోజులుగా అంగన్ వాడీలు తమ న్యాయ మైన డిమాండ్స్ పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు ఆదివారం ఆయన సంఘీ భావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గత రోజులుగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడడం దారుణమన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోగా అంగన్వాడి కేంద్రాలను కేంద్రాలను సచివాలయం సిబ్బంది ద్వారా తెరిపించాలని దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి తెరిపించడం చట్ట విరుద్ధం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్వాడి నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని లేదంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సి ఐ టి యు జిల్లా కోశాధికారి బూర సుబ్రమణ్యం ,కిశోర బాలికలు సంఘీ భావం తెలిపిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమ దేవి, మచిలీపట్నం ప్రాజెక్టు ఆధ్యక్ష ,కార్యదర్శులు సి హెచ్ నాంచారమ్మ . పి.రెజీనా రాణి మరియు. లక్ష్మి, అంజలి, విజయశ్రీ , సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత. పలువురు అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నరు.**ప్రజాశక్తి-కంకిపాడు :** అంగన్వాడి వర్కర్స్ కి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కంకిపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు వై. నళినికుమారి అన్నారు. కంకిపాడు అంగనవాడి ప్రాజెక్టు ఆఫీస్ ముందు అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న సమ్మెలో ఆమె మాట్లాడారు. ఈ సమ్మెకు మద్దతుగా పెనమలూరు నియోజకవర్గం టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర నాయకులు పీత గోపీచంద్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి బొర్రా. వెంకట్ బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు సంగేపు రంగారావు, టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే సలీం, తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడంకి నరేష్ ,బి రాజేష్, ఎస్. బాలగంగాధర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం కంకిపాడు ప్రాజెక్టు కార్యదర్శులు రేవతి, లక్ష్మీ ప్రసన్న, కనక రత్నం, విజయలక్ష్మి కాలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి గర్భిణీలు, పిల్లలు వచ్చి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లేటి శ్రీనివాసరావు సంఘీభావం తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పెడన, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల అంగన్వాడిటీచర్లు ఆయాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -మొవ్వ :** సిపిఎం, సీఐటీయూ,ప్రజా సంఘాల నేతలతో కలిసి అంగన్వాడీ సిబ్బంది చెవిలో పూలు ధరించి వినూత్నంగా నిరసన తెలిపారు. మొవ్వ ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో వినూతనంగా చెవిలో పూలు ధరించి వినూత్నంగా నిరసన దీక్ష చేశారు. వారితోపాటు ఈ నిరసన దీక్షలో చిన్న పిల్లలు సైతం తమ తల్లులతోపాటు చెవులలో పూలు పెట్టుకొని పాల్గొనటం విశేషం. మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాల నుంచి సిబ్బందితరలివచ్చి వినూత్న నిరసన దీక్షలో పాల్గొన్నారు. సిపిఎం, సిఐటియు నేతలు శీలం నారాయణరావు, గంగాధరరావు,కె.రాజశేఖర్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలపటంతో పాటు చెవిలో పూలు పెట్టుకుని అంగన్వాడీల వినూత్న నిరసనలో పాల్గొన్నారు.విజయలక్ష్మి , రాజారత్నం, గంగాభవాని తదితరులు నిరసన శిబిరాన్ని పర్యవేక్షించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని అంగన్వాడీ సంఘం నాయకులు రమాదేవి స్పష్టం చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట జరుగుతున్న ధర్నాలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. సచివాలయ సిబ్బంది అంగనవాడి కేంద్రాల తాళాలను పగలగొట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెలో ప్రాజెక్ట్ ఏరియాలోని అంగన్వాడీ కార్యకర్తలు అంతా పాల్గొన్నారు. వీరి దీక్షలకు సిపిఎం పార్టీ నాయకులు బండి ఆదిశేషు ధోనే సహదేవుడు పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కే పాములమ్మ ,విజయ రాణి, కె రాణి, సువర్ణ కుమారి లతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **పామర్రు :** పామర్రులో జరుగుతున్న అంగన్‌వాడీల దీక్షా శిబిరాన్ని ప్రాజెక్ట్ అధ్యక్షరాలు s.ఉమారాణి సందర్శించి మాట్లాడారు. సిఐటియు నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, ముళ్ళపూడి విల్సన్. ఐ రాజు.కే నాగభూషణం సందర్శించి మద్దతు తెలిపారు. పామర్రు నియోజకవర్గంలోని అన్ని మండలాల అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.



అవనిగడ్డలో...



బంటుమిల్లిలో...



గన్నవరంలో...



మొవ్వలో...



పామర్రులో...

నేడు కలెక్టరేట్లో 'స్పందన '

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల 30 నిముషాల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.



రాయపూడి నీ పరామర్శిస్తున్న శ్యాం కిషోర్ నాయుడు

రాయపూడికి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనసేన ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయ పూడి వేణు గోపాల రావును శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆదివారం పరామర్శించారు. ఆయన రాయపూడి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రత్యక్ష రాజకీయాలలో రాయపూడి పాల్గొనాలని ఆశిస్తున్నట్లు శ్యామ్ కిషోర్ తెలిపారు

గొడవలు, అల్లర్లకు పాల్పడితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఒన్ టౌన్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు టు టౌన్ సిఐ తులసీధర్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అల్లర్లు గొడవలు సాంఘిక కార్యక్రమాలు చేసిన సహించేది లేదన్నారు. మంచి ప్రవర్తనతో ఉంటూ భార్యాపిల్లలకు దగ్గరగా ఉండే సమాజానికి మంచి చేయాలన్నారు.



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న 2 టౌన్ సిఐ తులసీధర్



పుస్తకావిష్కరణలో పాటూరు రామయ్య, గుమ్మడి నరసయ్య, శ్రీశ్రీ విశ్వేశ్వరరావు తదితరులు

కమ్యూనిస్టు ప్రణాళిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : మార్క్స్-ఏంగిల్స్ కమ్యూనిస్టు ప్రణాళిక 176వ వార్షికోత్సవ ఆవిష్కరణ సభ ఆదివారం సాయంత్రం జరిగింది. గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సాహితీమిత్రులు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పాటూరు రామయ్య, గుమ్మడి నరసయ్య పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలి ప్రతిని సిఐటియు నాయకురాలు పి.రోజాకు అందించారు. శ్రీశ్రీ విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉషా ఎస్ దానీ, గడియారం భార్గవ పుస్తకాన్ని పరిచయం చేశారు. ముందుగా అతిథులను బండ్ల మాధవరావు ఆహ్వానించారు. అనిల్‌డానీ వందన సమర్పణ చేశారు.



ఠాగూర్‌లో 'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఎంజి రోడ్ గవర్నరుపేలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం 'చదవటం మాకిష్టం' కార్యక్రమం నిర్వహించారు. సరస్వతి సామ్రాజ్యం అధ్యక్షతన ఈ కార్యక్రమంలో జరిగింది. ఉమ్మడి కష్ణాజిల్లా చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారి కె.రమాదేవి ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ సిబ్బంది వై. ధనలక్ష్మి, ఇజిఎస్‌వి.కుమార్, ఫణి బాబు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే బాల్య వివాహాల నివారణ

ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్‌పి సరిత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అందరి సహకారంతోనే బాల్యవివాహాలను, బాల కార్మికుల వ్యవస్థను, బాలలపై లైంగిక వేధింపులను రూపుమాపగలమని సిఐడి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్‌పి కె.జి.వి.సరిత అన్నారు. వాసవ్య మహిళా మండలి, కైలాష్ సత్యార్థి పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బెంజ్‌సర్కిల్‌లోని వాసవ్య మహిళా మండలిలో ఈ అంశాలపై బాలలకు ఒకరోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సరిత మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను పాఠశాల దశ నుండే పిల్లలకు తెలియజేయడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ బాలమిత్ర కార్యక్రమాన్ని భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. పిల్లల పరవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆమె అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలని, దానికి అనుగుణంగా కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ కష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలోని పాఠశాలలకు చెందిన 7, 8, 9 తరగతుల విద్యార్థులు 240 మంది పాల్గొన్నారని తెలిపారు. వీరు బాల మిత్రాలుగా ఉండి బాల్యవివాహాలను నిరోధించేందుకు వారధిగా పనిచేస్తారని తెలిపారు. బాల్యవివాహాల వల్ల పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. ఎవరికైనా చిన్న వయస్సులోనే పెళ్లి చేయాలనే ప్రస్తావన వచ్చినప్పుడు అమ్మాయిలు తాము పెళ్లి చేసుకోబోమని ధైర్యంగా చెప్పాలన్నారు. అలా చెప్పిన నాడే దీనిని రూపుమాపగలమన్నారు. దిశ పోలీస్‌స్టేషన్ ఎసిపి వి.వి.నాయుడు మాట్లాడుతూ బాలలపై లైంగిక నేరాలను అరికట్టేందుకు మనకు అనేక చట్టాలు వచ్చాయన్నారు. నేరం రుజువయితే అత్యంత కఠినమైన శిక్షలు పడతాయన్నారు. తెలియని వ్యక్తులతో మాట్లాడకుండా ఉండటం, ఎవరైనా ముట్టుకున్నప్పుడు అది గుడ్ టచ్/బ్యాడ్ టచ్ తెలుసుకొని ముందు అక్కడ నుండి వెళ్లిపోవాలని, అసలు మనం వారికి అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఫేస్‌బుక్, వాట్స్‌యాప్, మొబైల్, ఆన్లైన్ గేమ్స్ ఉచ్చులో పడకుండా చదువుపై శ్రద్ధ చూపాలని కోరారు. వార్డు ఆరోగ్య కార్యదర్శి కడ విజయలక్ష్మి మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి ఎందరో మహిళలకు అండగా ఉంటూ వారిజీవితాలలో భాగమైందని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్నీ ఆచరణలో పెడుతూ ఇతరులకు శిక్షణ ఇవ్వాలని బాలలకు పిలుపునిచ్చారు. వాసవ్య మహిళా మండలి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి.దీక్ష మాట్లాడుతూ మనలను చూసి ఎవరైనా సినిమా యాక్టర్‌లా ఉన్నావని అన్నప్పుడు నిజమని మీరు అనుకుంటే ఎదుటువారికి అవకాశం ఇచ్చినట్లేనని అన్నారు. ఒకసారి అద్దం ముందు నిలుచుని పోల్చుకొని చూసుకుంటే వాస్తవం మనకు తెలుస్తుందని అన్నారు. అందువల్ల ప్రలోభాలకు లోనుకావద్దని పిల్లలకు హితవు పలికారు. దిశ పోలీసుస్టేషన్ సిఐ వాసవి మాట్లాడుతూ ఎవరైనా మనతో మాట్లాడుతూ చేతులు, తల నిమురుతున్నట్లైతే అది గుడ్‌టచ్ అని, లేకుండా ఇతర శరీర భాగాలను తాకినట్లైతే అది బ్యాడ్ టాచ్ అని అన్నారు. ఇలాంటి సందర్భం ఎవరికైనా ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు. అప్పుడు అది అక్కడతో ఆగుతుందని, లేదంటే ఇతర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బాలలకు సైబర్ సేఫ్టీపై సైబర్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ రాజా వర్ష, పీర్ ప్రెజర్‌పై రోటరీ క్లబ్ ఆఫ్ అమరావతి అధ్యక్షులు డాక్టర్ సుదీప్తి వర్ధన్ శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి. రశ్మి, కోశాధికారి బి. సుజాత, రాష్ట్ర సమన్వయకర్త బి.చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ జాన్సన్, వాసవ్య సిబ్బంది జి.రామాంజనేయులు, సాంబశివరావు, అమల, యాక్సెస్ టు జస్టిస్ సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టర్ నేతృత్వంలో

ప్రెస్‌క్లబ్‌ను తక్షణం స్వాధీనం చేసుకోవాలి

- 'అందరి ప్రెస్‌క్లబ్' సాధన సమితి డిమాండ్
- అధికారుల కమిటీ పర్యవేక్షణలో మీడియా ప్రతినిధులకు సభ్యత్వాలు కల్పించాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఒక యూనియన్ కబంధ హస్తాల్లో చిక్కుకున్న ప్రెస్‌క్లబ్‌ను కలెక్టర్ స్వాధీనం చేసుకోవాలని, అధికారుల కమిటీ పర్యవేక్షణలో మీడియా ప్రతినిధులకు సభ్యత్వాలు కల్పించాలని పలు జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు. ఆదివారం గాంధీనగర్‌లోని ఫిలిం ఛాంబర్ హాల్‌లో "అందరి ప్రెస్‌క్లబ్ సాధన సమితి ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సీనియర్ జర్నలిస్టు వీర్ల శ్రీరామ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ యూనియన్‌లకు అతీతంగా విజయవాడలోని జర్నలిస్టులంతా ఏకమై అందరి ప్రెస్‌క్లబ్‌ను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియ 90 శాతం పూర్తయిందన్నారు. కేవలం కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తే సరిపోతుందన్నారు. ఇందుకు కలెక్టర్‌ను కలిసి ప్రెస్‌క్లబ్‌ను స్వాధీనం చేసుకుని అందరికీ సభ్యత్వం ఇచ్చేలా విధివిధానాలు రుపోందించేవిధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎడిటర్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు కష్ణంరాజు, ఎపి మీడియా ఫోరం రాష్ట్ర కార్యదర్శి గాంధీ, ఎపి జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందన మధు, ఎపి మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వల్లూరి ప్రసాద్, ఎపి మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ, ఎపి చిన్నపత్రికల సంపాదకుల రాష్ట్ర అధ్యక్షులు కుర్మా ప్రసాద్ బాబు, ఎపిడబ్ల్యూజెఎఫ్ నగర అధ్యక్షులు కె.కలిమిశ్రీ, విజయవాడ మీడియా మిత్రుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏవివి శ్రీనివాస్ రావు, ఎపి మీడియా ప్రొఫెషనల్ రాష్ట్ర నాయకులు పసుపులేటి చైతన్య, తాళ్లూరి అనిల్ కుమార్, ప్రశాంత్, వర్కింగ్ జర్నలిస్ట్ ఆసోసియేషన్ అధ్యక్షులు కర్రేద్దుల కిరణ్,శంకర్ నారాయణ, పెనుమచ్చ శేఖర్‌బాబు, కోటి, సురేష్, మహా న్యూస్ మధు, సూర్య శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ నమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సామాజిక సాధికారత ఆచరణలో చూపాం



(మొదటి పేజీ తరువాయి)

ఆజాద్ లాంటి మహనీయులు సామాజిక విప్లవం రావాలని ఉద్యమాలు చేశారని అన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో అదే జరుగుతోందన్నారు. జిల్లా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సిఎం జగన్ స్ఫూర్తిగా తీసుకున్నారని అన్నారు. స్థానిక ఎంఎల్‌ఎ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈయాత్రలో ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యేలు మొండితోక జగన్‌మోహన్‌రావు, సామినేని ఉదయభాను, కొలుసు పార్థసారథి, వెలంపల్లి శ్రీనివాస్, కైలే అనిల్ కుమార్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, జూపూడి ప్రభాకర్ రావు, కుంబా రవిబాబు, జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సొసైటీ ఛైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో సిఎం జగన్ నేతృత్వంలో తాము సాధించిన సామాజిక సాధికారతను వివరించారు. నందిగామ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ యాత్రకు వేలాది మంది ఘన స్వాగతం పలికారు. జై జగన్ అంటూ వారు నినదించారు.

భారీ ర్యాలీ

యాత్ర సందర్భంగా పట్టణ శివారు వై జంక్షన్ నుండి రైతు పేట ఎన్టీఆర్ రోడ్డు మీదగా గాంధీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరీముల్లా, కౌన్సిలర్ యాకూబ్ ఆలి ఆధ్వర్యంలో రిక్షాలపై ఫ్లెక్సీలతో ర్యాలీ, మహిళల ప్రదర్శన, బైక్ ర్యాలీ పురవీధుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీ బాణాసంచాతో పట్టణం మారుమోగింది. అనంతరం స్థానిక వైసిపి కార్యాలయంలో సామాజిక సాధికార బస్సు యాత్రపై నేతలు మీడియాతో మాట్లాడారు.

వీరులపాడు నుండి తరలివచ్చిన కార్యకర్తలు

వీరులపాడు : నందిగామలో జరిగిన బస్సు యాత్రకు వీరులపాడు మండలం నుండి వైసిపి కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున మహిళలు కూడా తరలివెళ్లారు. జడ్‌పిటిసి మాజీ సభ్యులు కోటేరు ముత్తారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాగుల్ మీరా, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తిపాటి మల్లికార్జునరావు తదితరులు జన సమీకరణకు కషి చేశారు.

వైసిపి సీనియర్ నేత అలక ?

కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కలకు చెందిన వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ గుదే రంగారావు, ఆయన అనుచరలు కొంతకాలంగా పార్టీ అధినాయకత్వంపై గుర్రుగా ఉన్నారు. ప్రధాన సామాజిక వర్గంతోపాటు ఆర్థికంగా బలమైన నాయకుడు కావటంతో ఆయన అలకవీడకపోతే త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిపై ప్రభావం ఎలా ఉంటుందోనని ఆ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు అంటున్నారు.

పుంజుకున్న నాడు నేడు పనులు

తుపాను తాకిడికి మందగమనం

బిల్లులు చెల్లింపుల్లో జాప్యం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

మిచౌంగ్ తుపాను ప్రభావంతో మనబడి నాడు నేడు పనులపై పడింది. తుపాను వల్ల ఎడతెరపి లేని వానలతో పాటు వీచిన ఈదురు గాలుల కారణంగా పనులు పురోగతి కాస్తా మందగించింది. దీంతో అక్కడక్కడ నవంబరు ఆఖరు నుంచి డిసెంబరు రెండో వారం వరకు పనులకు ఆటంకం ఏర్పడింది. గత వారం రోజుల నుంచి పనులు తిరిగి ఊపందుకున్నాయి. నాడు నేడు రెండో దశ కింద ఎన్టీఆర్ జిల్లాలో 586 పాఠశాలల్లో పనులు చేపట్టారు. వీటిల్లో 227 అదనపు తరగతుల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు 8 పూర్తి చేయగా 78 తుది దశలో ఉన్నాయి. మరో 89 రూఫ్ లెవల్ స్లాబ్ దశలోను, 45 రూఫ్ లెవల్‌లోను, 3 బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయి. మరో 4 నిర్మాణాల పనులు ఇంత వరకు ప్రారంభం చేపట్టాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా 392 మరుగు దొడ్ల నిర్మాణాలు కూడా చేపట్టారు. ఇప్పటి వరకు 146 టాయిలెట్ల పనులు పూర్తి చేశారు. మరో 209 మరుగు దొడ్లకు తలుపులు, కిటికీలు పెట్టాల్సి ఉండగా, 36 టాయిలెట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 320 కిచెన్ షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటి పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 176 కిచెన్ షెడ్ల పనులు పూర్తయ్యాయి. మరో 142 షెడ్ల నిర్మాణం పూర్తి కాగా తలుపులు, కిటికీలు పెట్టాల్సి ఉంది. వీటితో పాటు 382 తరగతి గదుల్లో మేజర్, మైనర్ మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. వీటిల్లో 167 గదులకు సంబంధించి పనులు పూర్తి కాగా 187 రూమ్‌ల పనులు తుది దశలోను, 27 గదులకు సంబంధించి సివిల్ వర్కులు జరుగుతున్నాయి. అంతేకాకుండా 368 మరుగు దొడ్ల రిపేర్లు చేపట్టాలని నిర్ణయించారు. వీటిల్లో 193 రిపేర్లు పూర్తి కాగా 154 మరుగు దొడ్ల పనులు ఆఖరి దశకు చేరుకున్నాయి. పాఠశాలల్లో వైరింగ్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ల ఏర్పాటు వంటి విద్యుదీకరణ పనులు కూడా వేగం పెంచారు. జిల్లా వ్యాప్తంగా 397 ఎలక్ట్రిఫికేషన్ పనులు మంజూరు చేశారు. వీటిల్లో 244 పనులు పూర్తి కాగా 116 వర్కులు చివరి దశలో ఉన్నాయి. అయితే మనబడి నాడు నేడు పనులకు సంబంధించిన బిల్లులను కూడా సరిగా చెల్లింపులు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రెండో దశ కింద చేపట్టిన వివిధ పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు సుమారు రూ. 52లక్షలకుపైగా బిల్లులు నేటికీ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

అమ్మకాలు అయిపోయాయి

- మిగిలింది గృహప్రవేశాలే
- చక్రం తిప్పుతున్న అధికారి పార్టీ కౌన్సిలర్

ప్రజాశక్తి పెడన : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నవరత్నాలలో ఒకటైన జగనన్న కాలనీలలోని ఇల్లు అమ్మకాలు శరవేగంగా జరుగుతున్నాయి. అది కూడా సాక్షాత్తు గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇలాకాలోనే జరగడం ప్రభుత్వ పనితీరుకు అర్థం పడుతుంది. వివరాల్లోకి వెళితే పట్నంలోని స్థానిక పైడమ్మ ఆలయం పక్కనే నిర్మిస్తున్న జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ఒక్క సెంటు స్థలం చొప్పున దాదాపు 1200 మందికి నివేశన స్థలాలు కేటాయించింది. వీటిలో సుమారు వెయ్యి గహాల వరకు నిర్మాణాలు పలు దశలో జరుగుతున్నాయి. ఇల్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ 1.80 లక్షలతో నిర్మించుకోలేని దాదాపు 400 మంది లబ్ధిదారులు స్థలాలను పలు దశల్లో నిర్మించిన వాటిని ఆర్థిక స్తోమత లేక వాటిని విక్రయాలు చేస్తున్నారు. దీంతో నిరుపేదలు సొంత ఇంటి కల కలగాలని మిగిలిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా భావించి అధికార పార్టీ చెందిన కౌన్సిలర్ ఒకరు ఫ్లాట్లు నిర్మించిన గృహాలను బట్టి విక్రయాలు చేస్తున్నారు. అంతేకాకుండా ఈయన కాంట్రాక్టు అవతారం ఎత్తి వాటిని నిర్మించేందుకు మెటీరియల్ కాంట్రాక్ట్ తో తీసుకుని ఇంటి పనులు పూర్తి చేస్తున్నారు. ఈ తతంగం చూస్తున్న కొందరు చోటా నాయకులు, తాపీ మేస్త్రిలు కూడా ఈ పందాలు నడుస్తున్నారు. ఫ్లాట్ అమ్మిన మహిళ వద్ద నుంచి ప్రభుత్వం ఇచ్చిన పట్టాను స్వాధీనం చేసుకుని అనంతరం వంద రూపాయల రెవెన్యూ ఖాళీ స్టాంపు పై సంతకాలు వేలిముద్రలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా విద్యుత్ మంచినీటి కుళాయిలకు వాటికి నిమిత్తం ఎప్పుడు పిలిచిన రావాలనీ మధ్యవర్తులు ద్వారా అగ్రిమెంట్ రాయించుకుంటున్నారు. అలాగే నాలుగు లేదా ఎక్కువ ప్రామిసరీ నోట్లు మీద సంతకాలు తీసుకుంటున్నారు .దీనివలన పేద ప్రజలకు కల నెరవేరకుండా పోతుంది.



అమ్మకాలు జరుగుతున్న జగన్ అన్న కాలనీ ఇదే

గ్రామాల్లో గొబ్బెమ్మల సందడి

ప్రజాశక్తి -మొవ్వ : నెల రోజులు పాటు కొనసాగే ధనుర్మాస వేడుకలు, ముగ్గుల పండగ వేడుకలు, గొబ్బెమ్మల సందడి ఆదివారం నుంచి ప్రారంభమైయ్యాయి. అలాగే సంక్రాంతి నెల కూడా నేటినుంచి ప్రారంభ మైంది. ఈనెల రోజులు ఆడపిల్లలు వయసుతో తారతమ్యం లేకుండా తెల్లారేసరికిఇంటి ముందర లోగిళ్ళలో రకరకాల ముగ్గులు వేసి వాటిల్లో గొబ్బెమ్మలను పెట్టుకొంటూ హుషారుగా గడుపు తారు. అలాగే విష్ణాలయాలలో ధనుర్మాస వేడుకలు తిరుప్పావై పాశురాలు పఠనం నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలంలో కూచిపూడి, పెదపూడి, భట్లపెనుమర్రు, పెడసనగల్లు, బార్లపూడి, మొవ్వ, వేములమడ, కోసూరు, కాజ, నిడుమోలు, చినముత్తేవి, మంత్రిపాలెం, పెదముత్తేవి, కొండవరం, మూలపాలెం, గూడపాడు గ్రామాలలోని రామాలయాలలో పుష్య మాసంలోని సంక్రాంతి పండగ వరకు నిర్వహిస్తారు.

సబ్సిడీపై మినుము విత్తనాలు సరఫరా

ప్రజాశకి- గూడూరు : గూడూరు మండల వ్యవసాయ కేంద్రంలో ఆదివారం 80 శాతం సబ్సిడీతో మినుము విత్తనాలను మండల అధ్యక్షుడు సంగా మధుసూదరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పర్ణం పెదబాబు, మండల ఆర్ బి కె చైర్మన్ మున్నా, మండల వ్యవసాయ శాఖాధికారి జి వి శివ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

పంట నష్టంపై రైతన్నల కన్నీరు

- తడిసిన పంటలు నమోదు చేయకపోవడంపై ఆవేదన



ప్రజాశక్తి-చల్లపల్లి : తుఫాను ప్రభావంతో కురిసిన అధిక వర్షాల కారణంగా కోతలు కోసి, పనలు తడిచి ,మొలకలు వచ్చిన పంటకు పరిహారం అందించడంలోనూ ప్రభుత్వం మొండి చేయి చూపి రైతులను అపహాస్యం పాలు చేస్తుంది. అధిక వర్షాలకు ముందు కోతలు కోసిన పంటకు ప్రభుత్వం అందించే పరిహారానికి నమోదు చేయవద్దు అంటూ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడంతో క్షేత్రస్థాయిలో వర్షాలకు తడిసిన పనలను ప్రభుత్వ అధికారులు నమోదు చేయడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి కోత కోయకుండా ఉన్న పొలాలు మాత్రమే పరిహారం అందించేందుకు నమోదు చేస్తున్నారు.దీంతో వర్షాలకు ముందు కోతలు కోసిన రైతులు పనుల పై ఉన్న పంట మొక్కలు మొలకలు రావడాన్ని చూచి కన్నీటి పర్యంతం అవుతున్నారు. అంతంత మాత్రమే అందించే ప్రభుత్వ సహాయానికి కూడా తాము అర్హులము కామా అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. రైతులను ఆదుకుంటాం ప్రతి గింజ కొనుగోలు చేస్తాం నష్టపరి అందజేస్తామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం మాటల్లో నిజం లేదని ఆరోపిస్తున్నారు. తుఫాను కారణంగా కురిసిన మొలకలు వచ్చిన పంటను చూసి రైతులు కన్నీరు పెడుతున్నారు. అప్పులు తెచ్చి ఆరుగాలం పండించి పంటపై పెట్టుబడికి వడ్డీలు ఎలా చెల్లించాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరా లోచన చేసి పంటలు దెబ్బతిని, మొలకలు వచ్చిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలుచేసి, వర్షాలకు ముందు కోసిన పంటను నమోదు చేసి నష్టపరిహారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు

కళ్లజోళ్ళు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : పిన్నమనేని ట్రస్ట్ ఆధ్వర్యంలో రూరల్ ప్రాంతాల్లో విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జిలు పేర్కొన్నారు. నందివాడ మండలం తమిరిస గ్రామంలోని ఉమా స్పిన్ టెక్స్ ప్రాంగణంలో పిన్నమనేని కోటేశ్వరరావు ఎడ్యుకేషన్, మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఐ క్యాంపులో నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ పిన్నమనేని శ్రీరామ కష్ణ ప్రసాద్, నేత్ర వైద్యులు డాక్టర్ షరీఫ్ నందివాడ మండల ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరో తుపాను గండం

రైతులు ఉరుకులు..పరుగులు..



ప్రజాశక్తి-గన్నవరం : మరో తుఫాన్ హెచ్చరికతో రైతులు ఊరుకులు.. పరుగులు పెడుతున్నారు. సన్న, చిన్నకారు, కౌలు రైతులు దిగాలు పడుతున్నారు. మరో పక్క గోనె సంచులు లేక ధాన్యం అమ్ముకోలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇదే అదనుగా భావించిన కమిషన్ వ్యాపారులు పచ్చి ధాన్యం బస్తా 1300, కాస్త ఆరుదల ధాన్యం బస్తా 1400 లకు కొంటున్నారు. ప్రభుత్వం బస్తా 1600లకు కొనుగోలు చేస్తున్న డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉందని, నిబంధనల పేరుతో ఇబ్బంది పెడుతున్నారని కొంత మంది రైతులు అటువైపు వెళ్ళడానికి ఆలోచిస్తున్నారు. ఇదే అతనుగా భావించిన కమిషన్ వ్యాపారులు ఏదో ఒక రేటు ఇచ్చి ధాన్యాన్ని కొనేస్తున్నారు. ఆర్థికంగా నష్టపోయిన తప్పని పరిస్థితి అని రైతులు సరిపెట్టు కుంటున్నారు. రెండు రోజుల నుంచి రైతులు హడావిడిగా కుప్పలు వేస్తున్నారు. గన్నవరం మండలంలో ఇప్పటికే తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాధుడు లేరని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. నవంబరు చివర్లో యంత్రాల తో కోతలు కోసి ధాన్యం రోడ్లపై ఆరబెట్టి, తుఫాన్ కు తడిసి ముద్దయి, మళ్ళీ వాటిని అరబెట్టి ధాన్యం విక్రయానికి సిద్ధం చేసిన రైతులకు మొండిచెయ్యే ఎదురవు తుందని చెబుతున్నారు. పదిహేను రోజులుగా ధాన్యం రోడ్లపైనే ఉందని, అమ్ముదామని గోనె సంచుల కోసం ధాన్యం నమూనా (శాంపిల్) తీసుకుని రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళితే గోనె సంచులు లేక అధికారులు మొహం చాటేస్తున్నారని వాపోతున్నారు. తుఫాన్ కు ముందే పచ్చి వడ్లు అయినా తేమ శాతంతో నిమిత్తం లేకుండా రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని, తేమ శాతం ఎక్కువగా ఉంటే ధర తగ్గించి కొనాలని, ముందుగా రైతుల వద్దనుంచి ధాన్యం సేకరించాలని ప్రభుత్వం, అధికారులు చేసిన ప్రకటనల వల్ల రైతాంగానికి ఏమాత్రం మేలు జరగలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు అవసరమైన గోనె సంచులను అందుబాటులోకి తీసుకు వచ్చి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని వారు కోరుకుంటున్నారు.

పంట నాశనం చేశారని కౌలు రైతు ఆవేదన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిన్న అవుటపల్లి పరిధిలోని పద్మజా లేబొటరీ వెనుక ఉన్న తన కౌలు పొలంలో మినుము పైరును ట్రాక్టర్లతో తొక్కించి, చుట్టూ ఉన్న ఫెన్సింగ్ , పిల్లర్లను ప్రోక్లైన్తో పీకి వేయడమే కాకుండా అడ్డువచ్చిన తనపై దౌర్జన్యం చేశారని కౌలు రైతు నాగభూషణం ఆత్కూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. చిన అవుటపల్లి పరిధిలో అల్లాపురం గ్రామానికి చెందిన మొగలి శ్రీనివాసరావుకు 2.72 ఎకరాలు ఉంది. ఆ భూమికి పక్కనే మొగల్ కాసిం, మొగల్ ఆదాం బి కి ఎకరం భూమి ఉన్నది. అయితే శ్రీనివాసరావు పొలాన్ని నాగభూషణం అనే వ్యక్తి కౌలుకు తీసుకుని మినుము వేశాడు. ఇదిలా ఉండగా ఆదాంబి కొంతకాలంగా శ్రీనివాసరావు కు చెందిన పొలంలో తన భూమి 40 సెంట్లు ఉందని గొడవకు దిగుతోంది. కౌలు రైతు పొలంలో లేని సమయం చూసి ట్రాక్టర్ తో మినుము పైరును దున్నించేశారు. పొలము చుట్టూ వేసిన పిల్లలను కంచెను ప్రోక్లైన్తో పీకించి వేశారు. దీనిపై పోలీసులకు పిర్యాదు చేయగా ఇంత వరకు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.



భోగరాజుపట్టాభి సీతారామయ్యకు నివాళి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే స్వాతంత్ర సమర యోధుడు, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు, స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట స్మారక భవనాన్ని నిర్మించి ప్రజలకు ఉపయోగపడేటట్లు చేస్తామని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. పట్టాభి సీతారామయ్య 64వ వర్థంతి సందర్భంగా ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సెంటర్‌లోని సీతారామయ్య కాంస్య విగ్రహానికి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వర్గీయ పట్టాభి సీతారామయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని మచిలీపట్నంనకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్యను విస్మరించడం సిగ్గుచేటన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ , సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి, లింగం ఫిలిప్ ,మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు లంకి శెట్టి బాలాజీ ,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ, టిడిపి పార్టీ నాయకులు, గొర్రెపాటి గోపీచంద్, లంకి శెట్టి నీరజ, ఎన్ వసంత కుమారి పాల్గొన్నారు.

కొండాలమ్మ దేవస్థానానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని కృష్ణాల్లా న్యాయమూర్తి అరుణ సారిక ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెను ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, దేవస్థాన కార్యనిర్వ హణాధికారి కానూరి సురేష్‌బాబు లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి యొక్క శేష వస్త్రము మరియు ప్రసాదములు అందజేశారు. అదేవిధంగా అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లు పరిశీలించారు.

ఆర్థిక సహాయం అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామ పంచాయతీలో గల బండికోళ్లలంక గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితునికి శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.బండికోళ్లలంక గ్రామానికి చెందిన గూడపాటి వెంకటేశ్వరరావు కుమారుడు వంశీ నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, మంచంలో నుంచి లేవలేని పరిస్థితులలో ఉన్నా విషయం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ ఆదివారం మధ్యాహ్నం రూ. 7 వేల రూపాయల నగదును తన వంతు సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మోపిదేవి - 2 ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్ కుమార్ పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న శ్యామ్‌కిషోర్


కొండెక్కిన కోడిగుడ్డు

హోల్‌సేల్ ధర రూ.7
రిటైల్‌లో రూ.7.50



ప్రజాశక్తి - కంచికచర్ల : రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు తోడు సామాన్యుడికి పోషక విలువలు అందించే కోడి గుడ్డు కూడా కొండెక్కి కూర్చుంది. గుడ్లు కొనేందుకు వచ్చిన వినియోగదారులు వాటి ధరలు చూసి ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. కొనలేనంత భారంగా మారడంతో గుడ్లు తినాలని తమ కోరికను విరమించుకుని ఖాళీ ట్రేలను చేతితో పట్టుకుని తిరిగి ఇంటి బాట పడుతున్నారు. ఈ నెల 1న ఒక్కొక్క గుడ్డు ధర రూ.5.25 పైసలు ఉంది. రోజురోజుకు ధర క్రమంగా పెరుగుతూ రూ.5.76 పైసలకు చేరుకుంది. కోళ్ల ఫారం యజమానులు ఈ రూ.5.76 పైసలకు మరో 15 నుంచి 20 పైసలు లాభం కలుపుకొని రూ.5.96 పైసలకు హోల్‌సేల్ వర్తకులకు అమ్ముతారు. వీరు మరో 25 పైసలు లాభం కలుపుకుని అనగా రూ.6.21 పైసలకు చిల్లర వర్తకులకు సప్లై చేస్తారు. అర్ధరూపాయి నాణేలు మార్కెట్లో చెల్లుబాటులో లేవు కాబట్టి చిల్లర వర్తకులు రూ.6.21 పైసలకు కొన్న గుడ్డు ధరను లాభంతో కలిపి తరువాత రూపాయికి సరిచేసుకుని ఏడు రూపాయలకు వినియోగదారులకు అమ్ముతున్నారు. 30 గుడ్లు ఉన్న ఒక ట్రే ఖరీదు ప్రస్తుతం రూ.210గా ఉంది. పది రోజుల క్రితం ఇదే ట్రే ఖరీదు రూ.165 గా ఉంది. ధరలు పెరిగిన కారణంగా కొందరు వినియోగదారులు నెలకు సరిపడా గుడ్లు ఒకేసారి కాకుండా అవసరాన్ని బట్టి కొనుగోలు చేస్తున్నారు. గుడ్డు కూరలో వాడే ఉల్లిపాయ ధరలు కూడా గత నాలుగు నెలల నుంచి రూ.50-60ల మధ్య కొనసాగుతున్నాయి. నలుగురు వ్యక్తులు ఉన్న కుటుంబంలో కోడి గుడ్డు కూర వండుకోవాలంటే రూ.60 నుంచి రూ.70లు ఖర్చవుతుంది. పెరిగిన ధరల దృష్ట్యా గుడ్డు కూర తినాలనుకునే సామాన్య ప్రజలు తమ కోరికను కొంతకాలానికి వాయిదా వేసుకుంటున్నారు. డిసెంబర్ నెలాఖరు వరకు కోడి గుడ్డు ధరలు ఇలాగే ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతానికి అందని ద్రాక్షగా ఉన్న కోడిగుడ్డు సామాన్య ప్రజలకు ఎప్పుడు దగ్గరవుతుందో వేచి చూద్దామని వినియోగదారులు అంటున్నారు.

ఆక్వా డైమండ్స్ షోరూం ప్రారంభం



జువెలరీ చూపిస్తున్న ఎమ్‌డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మగువల మనస్సు దోచుకునే ఆక్వా డైమండ్స్ షో రూమ్ విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి వచ్చింది... స్పెషల్ కలెక్షన్స్, స్పెషల్ డిజైన్స్‌తో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోకి ఆక్వా డైమండ్స్ అడుగు పెట్టింది. నవరత్నాలు, వెడ్డింగ్, హ్యాంగింగ్ డిజైన్స్ హ్యాండ్‌మేడ్‌తో అందుబాటులో ఉన్నాయని ఆక్వా డైమండ్స్ ఎమ్‌డి చైతన్య అగర్వాల్ తెలిపారు. జ్యువెలరీలో చిన్న మార్పులు చేయాలన్నా రీ డిజైన్ చేసి ఇచ్చే కొత్త కాన్సెప్ట్‌ని నగర ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని ఆయన పేర్కొన్నారు. లబ్బీపేట డి అడ్రస్ మాల్‌రోడ్‌లోని పంచవటి బిల్డింగ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్వా డైమండ్స్ షోరూమ్ ఏర్పాటు చేశారు. షోరూమ్ ప్రారంభం సందర్భంగా దానిని సందర్శించిన ఆక్వా డైమండ్స్ ఎమ్‌డి చైతన్య అగర్వాల్ స్టోర్ మేనేజర్ ఉదయ్, విజయవాడ బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్స్ ఏ.గాయత్రి, పి.అనురాధ మీడియాకు షోరూమ్‌లోని ప్రత్యేకతను గురించి వివరించారు. బోటిక్ స్టైల్ కాన్సెప్ట్ కస్టమర్లకు అందుబాటులోకి తెచ్చామన్నారు.

ఎక్స్‌రే నూతన కార్యవర్గం ఎన్నిక





ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎక్స్‌రే సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కొల్లూరి, బోడి ఆంజనేయ రాజు ఎన్నికయ్యారు. గవర్నర్‌పేటలోని విజయ వాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాల యంలో ఆదివారం ఉదయం సంస్థ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు కార్యదర్శి ఆంజ నేయరాజు తెలి పారు. కోశాధికారిగా చామర్తి వెంకట సుబ్బయ్య, ఉపాధ్య క్షులుగా కంది కొండ రవికిరణ్, పొత్తూరి సీతారామా రావు, వెంకట సత్యసాయిబాబు, గుర్రం ఏడుకొండలు, డాక్టర్ బ్రహ్మ దేశం వసంతకుమార్ ఎన్నికవ్వగా సాహిత్య కార్యదర్శిగా సింగం పల్లి అశోక్‌కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా అల్లూరి సత్య శ్రీనివాసరావు, కె.జె.చంద్రరావు, వెంటప్రగడ సర్వేశ్వర రావు ఎన్నికయ్యారు. మహిళా విభాగం నుండి కొల్లా జయశ్రీ, సామి నేని శైలజ, డి.శ్రీవల్లి, సి.ఉమామహేశ్వరి, ఎంపిక య్యారు. కార్య వర్గసభ్యులుగా కె.కనకమ్మ, నాగమల్లిక, ఎంపికయ్యారు.

ఎంపి సీటు బిసిలకు కేటాయించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ ఎంపి సీటు బీసీలకు ఇవ్వాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు ఎస్. మారేష్ అన్నా రు. నగరంలోని ఓ హోటల్లో ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యం లో బీసీ మేధావుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల నుండి 30కి పైగా కుల సంఘాలు పాల్గొని చర్చించి ఏక వాక్య తీర్మానం చేశామని తెలిపారు. 1952 నుండి 2019 వరకు 17 సార్లు పార్లమెంటుకు ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా బీసీకి అవకాశం రాకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉంటే రెండు నియోజకవర్గాలు రిజర్వ్ ఉండగా మిగతా ఐదు నియోజకవర్గాల్లో ఒక్క బీసీ ఎమ్మెల్యే కూడా లేరన్నారు.

ముస్లిం సమాజాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ముస్లిం సమాజానికి సంబంధించిన అనేక సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నామని రాష్ట్ర మంత్రి జనాబ్ అంజత్ భాషా అన్నారు. ఆలిండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఎంబి భవన్ నందు మైనారిటీ హక్కులు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి అంజత్ భాషా మాట్లాడుతూ ముస్లిం సమాజా అభివృద్ధికి పలు విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముస్లింలకు సంబంధించి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలిండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ సంస్థ ద్వారా సామాజిక అవసరాలు పరిస్థితులను గమనించి తగు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

పొట్లూరి రామకృష్ణ స్మారక క్రికెట్ టోర్నీ

పోలీస్ జట్టు విజయం
రన్నరప్‌గా రెవెన్యూ జట్టు



గెలిచిన టీమ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడ యనమల కుదురులోని కెకె గ్లోబల్ క్రికెట్ అకాడమీ గ్రౌండ్స్‌లో జరుగుతున్న శ్రీ పొట్లూరి రామకృష్ణ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ టీం విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ రెవెన్యూ టీంలు తలపడ్డాయి. టాస్ గెలిచిన పోలీస్ జట్టు బ్యాటింగ్ ను ఎంచుకుంది. పోలీస్ టీంలో మొదటి నుంచి ధాటిగా బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు రెండో ఓవర్లలోనే 17 పరుగులు చేసింది. ఆ తర్వాత వికెట్‌లను కాపాడుకుంటూ స్కోర్ బోర్డ్ను పరుగులు పెట్టించింది. వికెట్లు పడుతున్న క్రీడాకారులు భారీ షాట్లాడుతూ స్కోరును పెంచారు. 10 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 108 పరుగులు చేసింది. ఆ తర్వాత బౌలింగుకి దిగిన రెవెన్యూ జట్టు కెప్టెన్ నాగభూషణం పరుగులు కట్టడి చేస్తూ క్రమం తప్పకుండా వికెట్లు తీస్తుండటంతో రన్ రేట్ తగ్గిపోయింది. పోలీస్ టీం తొమ్మిది వికెట్లు కోల్పోయి 16 ఓవర్లలో 172 పరుగులు చేసింది. పోలీస్ టీంలో రంగనాథ్ 29 బంతుల్లో మూడు ఫోర్లు ఎనిమిది సిక్స్‌లతో 62 పరుగులు చేయగా, శ్రీను గరిక ఒక సిక్స్ నాలుగు ఫోర్‌లతో 27 బంతుల్లో 40 పరుగులు చేశారు. రెవెన్యూ జట్టు కెప్టెన్ నాగభూషణం నాలుగో ఓవర్లు వేసి ఐదు వికెట్లు తీయగా, చాంద్ మూడు ఓవర్లేసి రెండు వికెట్లు, శివ ఒక వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రెవెన్యూ జట్టు వికెట్లను కాపాడుకుంటూ బ్యాటింగ్ చేశారు. సింగిల్ తీసుకుంటూ, లూస్ బాలు వచ్చినప్పుడు ఫోర్లు సిక్సు కొడుతూ స్కోర్ చేశారు. మొదటి 5 ఓవర్లో ఒక వికెట్ కోల్పోయి 30 పరుగులు చేశారు. 10 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 57 పరుగులు మాత్రమే చేశారు. 16 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేశారు. రెవెన్యూ జట్టులో కంచర్ల రాజేష్ 33 బంతుల్లో ఒక సిక్స్ మూడు ఫోర్లతో 38 పరుగులు చేశారు. కష్ణ, శ్రీను గరిక, రాంబాబు తలో వికెట్ తీశారు. 29 బంతుల్లో 62 పరుగులు చేసిన పోలీస్ టీం క్రీడాకారుడు రంగనాథ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. టోర్నమెంట్లో 8 వికెట్లు తీసి 50 పరుగులు చేసిన రెవెన్యూ టీం కెప్టెన్ నాగభూషణం మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. టోర్నీ విజేతలు పోలీస్ టీంకు, రన్నర్స్ రెవెన్యూ టీంకు, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ విజేతలకు సిటి కేబుల్ ఎండి పొట్లూరి సాయి బాబు, జీ తెలుగు ఏపి డిస్ట్రిబ్యూషన్ హెడ్ పీ వెంకటరావు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఒక ప్రేమ కథా చిత్రం బబుల్ గమ్



మాట్లాడుతున్న హీరోయిన్ మానస చౌదరి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో బబుల్ గమ్ చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈ నెల 29వ తేదీన సినిమా విడుదల నేపథ్యంలో ప్రమోషన్ లో భాగంగా బందర్ రోడ్‌లోని హోటల్ మురళి ఫార్చ్యూన్‌లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశంలో హీరో రోషన్ మాట్లాడుతూ బబుల్‌గమ్ చిత్రం బ్యూటిఫుల్ లవ్ ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రమని డైరెక్టర్ రవికాంత్ పేరేపు ఈ చిత్రాన్ని చాలా చక్కగా తీశారని చెప్పారు. సినిమాలో వచ్చే ప్రేమ కథ సన్నివేశాలు నేటి యువతరానికి దగ్గరగా ఉంటాయని తెలిపారు. విజయవాడ నగరం నుంచి చిత్ర ప్రమోషన్ కార్యక్రమం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన మొదటి చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని ఆయన కోరారు. ఈ చిత్రంలో నటించిన నటీనటులు అందరూ తనకు ఎంతగానో సహకరించారని పేర్కొన్నారు. తన తాత దేవదాస్ కనకాల నుంచి యాక్టింగ్ నేర్చుకున్నానని తన తల్లిదండ్రులు కూడా తనకు ఎంతగానో సహకరించారని చెప్పారు. ఈ చిత్రం టీజర్ ట్రైలర్‌కు ఇప్పటికే విశేష స్పందన లభిస్తోందని, మూడు పాటలు రిలీజ్ అయ్యాయని ఆ మూడు పాటలు ప్రేక్షకాదరణ పొందడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ చిత్రం కుటుంబ సమేతంగా చూడవచ్చని ఎటువంటి అసభ్యకరమైన సన్నివేశాలు లేవని స్పష్టం చేశారు. అనంతరం హీరోయిన్ మానస చౌదరి మాట్లాడుతూ తెలుగులో మొట్టమొదటిసారిగా బబుల్‌గమ్ చిత్రంలో నటించానని, ఈ చిత్రంలో తన పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని చెప్పారు. విలేకరుల సమావేశంలో నటులు విష్ణు, కిరణ్ మచ్చ, అనన్య ఆహుల పాల్గొన్నారు.

శీతాకాలపు ఆఫర్లు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శీతాకాలం సందర్భంగా అమెజాన్ ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామన్నారు. 400 క్యాష్ బ్యాక్ ఆఫర్లు కూడా ఉన్నాయని మార్కెటింగ్ ఇన్‌ఛార్జి ఎ.కె. ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కిరాణా సరుకుల కోసం ప్రతి ఒక్కరూ అమెజాన్ ఫ్రెష్ పట్ల ఆసక్తి చూపుతున్నారని ఇందులో భాగంగానే హాట్ చాకొలెట్స్, సూప్స్, గ్రనోలా బార్స్, తాజా పండ్లు, స్వీట్, స్వీట్ కార్న్, గుమ్మడికాయ వంటి వాటిపై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు నివియా, వేజ్‌లైన్, డెల్ మాంటే, ఏరియల్, ఐటిసి , సఫోలా వంటి బ్రాండ్స్‌పై కూడా ఆఫర్లు వర్తిస్తాయని క్యాష్ బ్యాక్ కోసం ముందుగా సంప్రదించాల్సి ఉంటుందని తెలిపారు.

మల్టీ విటమిన్ పౌడర్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి ఒక్కరికీ మంచి పోషకాలు అందించాలనే ఉద్దేశంతో సెంట్రమ్ మల్టీ విటమిన్ ప్రోటీన్ పౌడర్‌లను నగర మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి కె.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని సెంట్రమ్ సంస్థ కార్యాలయంలో మల్టీ ప్రోటీన్ పౌడర్ ఆవిష్కరణ అనంతరం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పది మందిలో ఎనిమిది మంది మల్టీ విటమిన్ లోపంతో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈసమస్యను అధిగమించేందుకు గానూ ప్రతి ఒక్కరికీ మంచి ప్రొటీన్‌తో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో నూతన పౌడర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈపౌడర్‌ను ప్రతి ఒక్కరికీ అందించాలనే ఉద్దేశంతో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నామని ప్రచార కార్యక్రమానికి కాజల్ అగర్వాల్ సహకారం అందిస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో తమ సంస్థ మరిన్ని నూతన బ్రాండ్లను తీసుకురానుందని తెలిపారు.



మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - వత్సవాయి : దేవాలయాల్లో ఉన్నత పదవుల్లో పనిచేసేందుకు బలహీనవర్గాల వారు పనిచేయలేరు అనుకోవడం అవివేకమని మాజీ మంత్రి, పెనమలూరు ఎమ్మెల్యే మాజీమంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చరిత్రను చెరిపివేసి బీసీ వ్యక్తిని పెనుగంచిప్రోలు దేవస్థానం ఛైర్మన్‌గా నియమించడం ఉదయ భాను ధైర్యానికి నిదర్శనమని ఆయన తెలిపారు. ఆదివారం పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ వారి దేవస్థానం ఆవరణలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అధ్యక్షతన జరిగిన నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో పెనమలూరు శాసనసభ్యులు మాజీమంత్రి కొలుసు పార్థసారధి, యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుపాల్గొన్నారు. అనం తరం ఛైర్మన్‌గా జంగాల శ్రీనివాసరావుతో పాటు పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడు తూ సిఎం జగన్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నార న్నారు. ఉదయభాను మాట్లాడుతూ పెనుగంచి ప్రోలు అమ్మవారి దేవస్థానాన్ని రూ.15 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కేశఖండనశాల, కళ్యాణ వేదిక, షెడ్లు, డార్మెటరీ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.